మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 1 మే 2024 పేజీలు 8

- బిజెపి పుంజుకుంటుందా?
- బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం సాధ్యమేనా?
- కాంగ్రెస్, నిలదొక్కుకుంటుందా?

# పోరు దారిలో..

# పూలెన్ని? ముళ్లెన్ని?




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల పోరులో మరో ప్రధాన ఘట్టం నామినేషన్ల ఉపసంహరణ,గుర్తుల కెటాయింపు కార్యక్రమం పూర్తి కావడంతో బరిలో మిగిలిని అభ్యర్థులు క్రమంగా తమ ప్రచార వేగాన్ని పెంచుతున్నారు. ప్రధాన పార్టీలయిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల ప్రచారం ఇప్పటికే జోరుగా సాగుతుంది. తెలంగాణా, గుజరాత్ ప్రస్తుత ముఖ్యమంత్రులతోపాటు తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి నియోజక వర్గానికి వచ్చి ప్రచారం నిర్వహించి వెల్లారు.

●ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులు సోషల్ మీడియాలో తమ గురించి చెప్పుకుంటునే విపక్షాలపై విమర్శల దాడి ప్రతిదాడులు కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్, బిజెపిలు ముందంజలో ఉండగా కాంగ్రెస్ ఈ రెండు పార్టీల సోషల్‌మీడియా పోస్టింగ్‌ల దాడులకు ధీటుగా సమాధానం చెప్పడంలో వెనక బడి పోయింది. మరో వైపు అభ్యర్థులు ఆయా పార్టీల నేతలు కార్యకర్తలు సైతం గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు.

●ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థుల గురించి ప్రజల్లో చర్చకొనసాగుతుంది. తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలి సారి అధికారపార్టీ పగ్గాలు చేపట్టి దశాబ్దకాలం ఏకచక్రాదిపత్యంగా పాలించిన బిఆర్ఎస్(టిఆర్ఎస్), తెలంగాణా ఇచ్చి రాజకీయంగా రాష్ట్రంలో చచ్చి ఇటీవలి ఎన్నికల్లో పునరుజ్జీవనం పొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, క్రమంగా రాష్ట్రంలో తమ ఉనికిని పెంచుకుంటూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీలు నాగర్‌కర్నూల్ ఎస్సీ పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పోటీ దారులుగాఉన్నారు.

●ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో అప్రతిహతంగా మిగతా 2లో

## ప్రభుత్వ బడుల పది ఫలితాలలో
# కాస్త మెరుగైన ఉత్తీర్ణత శాతం

- ఉత్తీర్ణత శాతం సంతృప్తినిచ్చింది - డిఇఓ రవీందర్
- రాష్ట్రంలో 28వ స్థానంతో సరిపెట్టుకున్న పాలమూరు జిల్లా
- అడ్వాన్స్ సప్లమెంటరీ జూన్ 3 నుండి 13 వరకు నిర్వహణ
- పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదీ మే 16



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి మార్చి 2024 పబ్లిక్ పరీక్షల ఫలితాలలో మహబూబ్నగర్ జిల్లా కాస్త మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించి గత సంవత్సరం కన్నా 19 శాతం మెరుగుపడిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో జిల్లా 32వ స్థానంలో ఉన్న పాలమూరు జిల్లా ఈ సంవత్సరం 28వ స్థానంలో నిలిచింది. డీఈవో రవీందర్ వివరాలు తెలియజేస్తూ, ప్రభుత్వ బడులలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి మండల శాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు కీలక పాత్ర వహించారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వారాంతపు పరీక్ష మరియు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ప్రతి సబ్జెక్టు నుండి ఆబ్జెక్టివ్ పేపరు ప్రిపేర్ చేసి పరీక్ష నిర్వహించారన్నారు. విద్యార్థులకు మెటీరియల్ను అందజేసి అనుమానాలను నివృత్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేశారని అన్నారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా క్విజ్ కాంపిటీషన్ కూడా నిర్వహించడం ఫలితాలు మెరుగుపరచడానికి కారణమయ్యాయని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2024 లో 6416 బాలురు, 6257 బాలికలు హాజరవగా మొత్తం 12,673 విద్యార్థులకు గాను, 5604 మంది బాలురు ,5734 బాలికలు మొత్తం 11338 మంది విద్యార్థులు పాసయ్యారు. మిగతా 2లో

## వేసవి సెలవులు ముగిసేలోపు
# పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులను వేసవి సెలవులు ముగిసేలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన నిర్మాణపు పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నింటినీ గ్రౌండింగ్ చేసి మే, 3వ తేదీ నుండి ప్రారంభించెందుకు చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టే పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు వారాంతపు నివేదికలను తప్పనిసరిగా అందజేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పుడే తెలియజేయాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో కమిటీలతో పాటు ప్రతి మండలానికి నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో అవసరం మేరకు తరగతి గదుల తాత్కాలిక మరమ్మత్తులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్తు లాంటి మౌలిక వసతుల కల్పన కొరకు పనులను చేపట్టి ఈ మాసం వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఆర్డిఓ నర్సింగరావు, డీఈవో ఇందిర, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బ్రైట్ స్టార్స్ ఉన్నత పాఠశాల, ఐజ
జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ
జి.గీతిక 10/10
9.8/10 ఆర్.బ్యూలారోజ్
9.7/10 పి.జి.తనుశ్రీ
9.5/10 మహీన్ జవేరియా
9.3/10 కతిజతుల్ కుబ్రా
9.2/10 ఎం.నవ్యశ్రీ
9.2/10 ఎన్.అజయ్‌సేన
9.2/10 జి.సాయిజయంత్
జె.పి.ఎస్తేర్
M.A., M.A., M.Phil , M.Ed.,
H.M & Correspondent
Cell: 9885979765

## కాస్త మెరుగైన ఉత్తీర్ణత శాతం

(మొదటిపేజీ తరువాయి)

బాలురవి భాగంలో 87.34 శాతంతో, బాలికలు 91.64 శాతంతో మొత్తం 89.47 శాతం ఉత్తీర్ణత సాధించారని డిఇఓ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు.

## పదిలో 100%ఉత్తిర్నత కెజిబివిలో 95%.... బిసి హాస్టల్ లో 100%...





**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్ష ఫలితల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులం ప్రయివేటుకు దీటుగా ఉత్తిర్నత సాధించడం జరిగింది. వీపనగండ్ల. తూంకుంట బాలుర ఉన్నత పాఠశాలల లోని ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు బత్తుల చరణ్ తేజ. సాయితేజ 9.5జిపిఎ సాధించడంతో పాటు పరీక్షలు వ్రాసిన అందరు పాస్ అవడంతో 100% ఉత్తిర్నత సాధించడం విశేషం.ఉత్తిర్నత సాధించడం పట్ల పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేజీబీవిలో 95% ఉత్తిర్నత వీపనగండ్ల కెజిబీవిలో విద్యార్థినిలు భూమిక 9.5. తులసి 9.5. భానుప్రియ. దేవకిలు 9.2జిపిఎ సాధించి 95%ఉత్తిర్నత సాధించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిణి అరుణ మంగళవారం తెలిపారు. బిసి బాలురలో 100% స్థానిక బిసి బాలుర వసతి గృహ విద్యార్థులు వందశాతం ఉత్తిర్నత సాధించడం పట్ల వసతి గృహ సంక్షేమ అధికారి శివయ్య హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థి మౌనికను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కేశంపేట పాతతాండా బి.ఆర్. ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కేతావత్ రాములు లక్ష్మి దంపతుల కూతురు మౌనిక ఇంటర్ ఒకేషనల్ కోర్సులో 920మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థిని మౌనికను ఇంటికి పిలిపించుకొని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అద్భుతాలు సాధిస్తారని అన్నారు. ఉన్నతంగా ఎదిగి ఊరికి, ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, మాణిక్యం, తిరుమల్, సర్పంచ్ గౌడా నాయక్, మహేశ్వర రెడ్డి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము పాల్గొన్నారు.

## పూలెన్ని ? ముళ్లెన్ని ?

(మొదటిపేజీ తరువాయి)

విజయ ఢంకా మోగించిన బిఆర్ఎస్ ముచ్చటగా మూడవసారి 2023 ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చావుదెబ్బతింది. 5 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్దులు గెలుపొందగా మిగిలిన ఒక సెగ్మెంట్‌లో కుటుంబకథ చిత్రంతో బిఆర్ఎస్ గెలవగా మరో సెగ్మంట్‌లో సీనియర్లను తోసి ఒక కొత్త వ్యక్తిని బరిలోకి దింపి ఒంటిచేత్తో బిఆర్ఎస్ అభ్యర్దిని ఓ సీనియర్‌నేత గెలిపించుకోగలిగారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు స్థాయిలోాంగ్రెస్ పార్టీ అభ్యర్దుల మెజార్టీ దాదాపు లక్షకు పైగా ఉంది.అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రదాన రాజకీయ పక్షాల బలాబలాలపై అంచనాలకన్నా విజయం మాదే అన్న ధీమా వ్యక్తం చేస్తుండటం ఆసక్తికరంగా మారింది.

● ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజలు తిరిగి మమ్మల్ని కోరుకుంటున్నా రంటూ బిఆర్ఎస్, ప్రధాని నరేంద్ర మోది చరిష్మాపైనే పూర్తి ఆశలతో బిజేపి, అసెంబ్లీ ఎన్నికల ఊపు గ్యారెంటీల హామీల తో గెలుపు గ్యారెంటి మాదే నంటూ కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తుంది. మరి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మధ్య నాలుగున్నర మాసాలలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే వచ్చిన ఎన్నికలను ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది? కాంగ్రెస్ దూకుడుకు విపక్షాలు ఏమేరకు బ్రేక్‌కులు వేయగలరు ?కాంగ్రెస్ అదే ఊపుతో ముందుకు సాగుతుందా? అంతంత మాత్రంగా బిజేపి బలం మోడి చరిష్మాతో ఒక్కసారిగా విజయంవైపు ఎంతవరకు దూసుకుపోగలదు? ఆరుగ్యారెంటీల వైఫల్యం పేరిట బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారం, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ నేతలు అరాచకాలు, అభ్యర్థుల వ్యక్తి గతాలకు సంబందించిన మంచి చెడుల ప్రచారాల మధ్య ప్రజలు ఏ అంశానికి ప్రాదాన్యత ఇవ్వనున్నారు? అసెంబ్లీ ఎన్నికల్లో చతికిల పడిన బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ మేర పుంజుకోగలదు. ఎన్నికల ప్రారంభంలోనే నియోజకవర్గ ప్రజల్లో రాజకీయవర్గాల్లో తలెత్తుతున్న ప్రశ్నల పరంపరపై రాజకీయ వర్గాల విశ్లేషణలు ఎలా వున్నాయో పరిశీలిద్దాం.

## కంట్రోల్ రూమ్, స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



**మక్తల్, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి మంగళవారం నారాయణ పేట కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ కంట్రోల్ రూమ్, సువిధ,సి విజిల్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని, సోషల్ మీడియా, తదితర విభాగాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరీమా నరులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టరు, ట్రైనీ కలెక్టర్ లు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఇద్దరూ కలెక్టరేట్ లోని మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం సోషల్ మీడియా విభాగాన్ని సందర్శించి సోషల్ మీడియా పోస్టింగ్ లను పరిశీలన చేశారు. ఆ తర్వాత సువిధ ద్వారా ఇచ్చే అనుమతులు, సి-విజిల్ యాప్ కు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, తదితర విభాగాల సందర్శన సందర్భంగా ఆయా రిజిస్టర్ లను తనిఖీ చేసి తెలుసుకున్నారు. గ్రీవెన్స్ కమిటీ లో ఇంతవరకు నమోదు చేసిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు జిల్లా కేంద్రానికి సమీపంలోని దత్త బృందావన్ బిఈడి కాలేజీలో ఏర్పాటు చేసిన రెండు స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈవీఎంల రాండమైజేషన్, స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూంలోని ఈవీఎంలకు సంబంధించిన రిజిస్టర్ లను వారు పరిశీలించారు. ఆ తర్వాత ఎన్నికల పరిశీలకులు మక్తల్ తహాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఫామ్-12 గురించి ఆరా తీశారు. చివరగా మక్తల్‌లోని స్ట్రాంగ్ రూమ్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, నారాయణపేట, మక్తల్ తహసిల్దార్లు రాణా ప్రతాప్, సువర్ణ రాజు, డిపిఆర్ఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రోజు రోజుకు కనుమరుగవుతున్నది - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

### - బిఆర్ఎస్ ను వీడిన ధర్మాపూర్ ఎంపిటిసి రవిందర్ రెడ్డి వారి అనుచరులు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ద్రోహం చేస్తే దొరతనం అనుకుందు కానీ, తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారని అందుకే బండకేసి కొట్టారని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి రవిందర్ రెడ్డి, మాధవ రెడ్డి , తులసి రాం నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్, దర్మాపూర్, పోతన్ పల్లి, గుట్ట మీది తాండాల నుంచి బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు భారీగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంటెద్దు పోకడలతో పోయి తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నాయకులు నాశనం చేశారని, కానీ మన పాలమూరు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదింటిని ఇప్పుటికే అమలు చేస్తున్నారని, ఇంకా మిగిలిన రైతు రుణమాఫీ పంద్రాగస్టు నాటికి పూర్తి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుచూపు మేరలో కనిపించదని ఆయన చెప్పారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల పహాడ్ గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ జిల్లా అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధానాల కన్న మంచినీరు ధానం చేయడం పుణ్యం లభిస్తుంది అని అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య టీ పీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ జిల్లా నాయకులు అశోక్ బంగ్లా రవి నీల్య నాయక్ నవాజ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగు చెరువులో ప్రహరీ గోడ నిర్మాణానికి యత్నం

### - ప్రహరీ నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేసిన మత్స్యకారులు - నిర్మించిన ప్రహరీని తొలగించిన అధికారులు




**రాజాపూర్, మేజర్‌న్యూస్:** పల్లెల్లో చెరువులు వ్యవసాయానికే కాదు.. తాగునీరు మొదలు గ్రామ ప్రజల బతుకుదెరువు వరకు ముడిపడి ఉంటాయి. అలాంటి ఒక చెరువును రియల్టర్లు చెరబట్టారు. రాజాపూర్ మండల కేంద్రానికి అతి చెరువులో ఉన్న బూరుగు చెరువులో రియల్ వ్యాపారులు ప్రహరీ గోడ నిర్మించేందుకు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు మత్స్యకారులు ప్రహరీ గోడను నిర్మించొద్దని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం మత్స్యకారులు స్థానిక తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డికి, ఇరిగేషన్ అధికారికి సమాచారం అందించారు. స్పందించిన అధికారులు మంగళవారం ఇద్దరు లష్కర్లను బూరుగు చెరుకు వద్దకు పంపించారు. రియల్ వ్యాపారులు నిర్మిస్తున్న ప్రహరీ గోడ చెరువులోకి వచ్చిందని నిర్మించిన ప్రహరీ గోడను కొంత మేర ఆ లష్కర్లు తొలగించారు.

***ప్రహరీని తొలగించకపోతే కేసు నమోదు చేస్తాం - ఇరిగేషన్ ఏఈ శివుడు***

మండల కేంద్రం శివారులోని బూరుగు చెరువులో రియల్ వ్యాపారులు అక్రమంగా ప్రహరీ గోడను నిర్మిస్తున్నారనే విషయంపై సూర్య జర్నలిస్టు ఇరిగేషన్ ఏఈ శివుడును ఫోన్‌లో సంప్రదించగా చెరువులో ప్రహరీ గోడ నిర్మాణం తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై సంబంధిత భూ యజమానితో మాట్లాడానని, రెండు మూడు రోజుల్లో చెరువులోకి వచ్చిన ప్రహరీని తొలగించకపోతే కేసు నమోదు చేయనున్నట్లు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ శివుడు పేర్కొన్నారు.

***చెరువు ఆక్రమణకు గురైతే ఆందోళనలు తప్పవు..***



భూగర్భ జలాలు అడుగంటకుండా రాజాపూర్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్న బూరుగు చెరువు ఆక్రమణకు గురైతే ఆందోళనలు ఉధృతం చేస్తాం. మత్స్యకారులు సైతం ఆ చెరువుపై జీవనోపాధి పొందుతున్నారు. అలాంటి చెరువులో ప్రహరీ గోడలు నిర్మిస్తూ చెరువును ఆక్రమిస్తే రియల్ వ్యాపారులకు తగిన గుణపాఠం చెప్పక తప్పదు.

***- బోళ్ళ సత్యనారాయణ***
***మత్స్యకార సంఘం రాజాపూర్ గ్రామ అధ్యక్షులు***

***తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి స్పందిస్తూ...***



ఈ విషయమై సూర్య జర్నలిస్టు తహసిల్దారు విద్యాసాగర్ రెడ్డిని సంప్రదించగా బూరుగు చెరువులో ప్రహరీ నిర్మిస్తున్న విషయం తనకు తెలియగానే ఆర్ఐ మంజులను పంపించాలని, చెరువు (ఎఫ్టిఎల్) ఫుల్ ట్యాంకు లెవెల్ ఎక్కడి వరకు ఉందో అక్కడి నుండి 30 ఫీట్ల వరకు ఎలాంటి నిర్మాణాలు జరగకూడదని, రియల్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి చెరువులో కట్టడాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు.

## వాణిజ్యరంగంపై విద్యార్థులు పట్టుసాధించాలి

### - ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా విజయకుమార్




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ప్లానింగ్ అనే సర్టిఫికెట్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ అధ్యక్షత వహిస్తూ ఈకోర్సువలన విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వాణిజ్యశాస్త్ర విద్యార్థులకు ఉండే ఉపాధి అవకాశాలను ఈ కోర్సును నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఎర్న్‌వైల్‌యులర్న్ విధానం ద్వారా ఉపాధిని పొందవచ్చునని అన్నారు. ఈ కోర్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఫైనాన్షియల్ అడ్వైజర్ గా గుర్తింపు పొందుతారని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అని లైవ్ ఎగ్జాంపుల్స్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి నాగలక్ష్మి, వాసంతి, విశాల, రామేశ్వరి, ఇస్మత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని పరికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా సుంకి వేణుగోపాల్ రెడ్డి.బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముకుందం. ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ రంజిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నిర్వహించాలి. అంటే ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకి వేణుగోపాల్ రెడ్డి. బీసీ సెల్ అధ్యక్షుడు ముకుంద. కృష్ణయ్య. యాదయ్య. ఎల్లయ్య. రాములు. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిజెపిలను ఓడించండి

### - కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు




**అచ్చంపేట మేజర్ న్యూస్:** దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బిజెపిని దానితో రూపాయి లోపాయి కారి ఒప్పందంతో అంట కాగుతున్న బిఆర్ఎస్ ను ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు పిలుపునిచ్చారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం లోని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ముద్రించిన బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్లెటును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అవలంబిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజా సమస్యలను పక్కకు పెడుతూ మతాన్ని కులాన్ని ముందుకు తీసుకొస్తూ ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తున్న పరిస్థితి ఉందని అన్నారు.దేశంలో లౌకికతత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా కూని చేసిందని అన్నారు. పేద ప్రజలను దోస్తు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నదని రిజర్వేషన్లను రద్దు చేసే ప్రక్రియ తీసుకొస్తున్నదని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్, కే.గీత జిల్లా నాయకులు అశోక్, కాశన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ బోనాల జాతర



**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** వత్తుగుండ్ల గ్రామంలో మంగళవారం ఉదయం నుండి ఎంతో అంగరంగ వైభవంగా మైసమ్మ బోనాల జాతర పండుగ ఘనంగా జరుపుకున్నారు అమ్మవారికి భక్తులు పెద్ద మొత్తంలో మేకపోతులు కోళ్ళతో నైవేద్యం సమర్పించారు కార్యక్రమంల గ్రామా ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మానసిక దృఢత్వానికి ధ్యానమే దివ్య ఔషధం

### - ఉపకులపతి ఆచార్య లక్ష్మి కాంత్ రాథోడ్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ మరియు ధ్యాన ఉస్మానియా ఫౌండేషన్లు సంయుక్తంగా వారం రోజుల పాటు ధ్యాన ప్రోగ్రామ్ నిర్వహించారు. మంగళవారం అకాడమిక్ బ్లాకులో ముగింపు వేడుకలకు ఉపకులపతి లక్ష్మి కాంత్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విసి మాట్లాడుతూ ,శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా దృఢత్వం ఉన్నప్పుడే ఈ పోటీ ప్రపంచంలో రాణిస్తామని, మనసును మన ఆధీనంలో నియంత్రించుకోవాలంటే ధ్యానమే ఒక సన్మార్గమని, ధ్యానం ద్వారా ఏకాగ్రత సృజనాత్మకత, సహనము, పెరుగుతాయని, ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక చింతన అలబడుతుందని భారతదేశ సాంస్కృతి సాంప్రదాయంలో ధ్యానం ఒక అంతర్భాగమని, వచ్చే విద్యా సంవత్సరములో 6 నెల ల యోగ ,మెడిటేషన్ డిప్లొమా కోర్సుని ప్రవేశపెడుతున్నామని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ,ధ్యానం సైన్స్ తో ముడిపడి ఉన్నదని, శరీరంలోని అంతర్గత వ్యవస్థను అర్థం చేసుకోవడమే ధ్యానమని,ప్రతి ఒక్కరూ వారి జీవితంలో ఈ ధ్యానాన్ని ఒక అంతర్భాగం చేసుకొని మంచి మార్గంలో నడవాలని, మెదడుకు మెడిటేషన్ మందు అని అన్నారు. రిసోర్స్ పర్సన్ రాము మాట్లాడుతూ, ప్రాచీన కాలంలో ధ్యానం ఒక వజ్రాయుధం గా ఉండేదని, పాశ్చాత్యసంస్కృతి మూలంగా మన దేశ సంస్కృతి మర్చిపోతున్నారని, గౌతమ బుద్ధిని నాలుగు నియమాల సమ్మేళనమే ధ్యానమని, మహర్షి పత్రీజీ తన జీవితాంతం ధ్యానం ధ్యానం యొక్క ప్రశస్థి విశ్వవ్యాప్తం చేశారని, పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ స్థాపించి వేలాదిమంది వేలాది మంది ధ్యాన మాస్టారు లను తయారు చేశారని, భారతదేశాన్ని ప్రశాంతమైన ధ్యానమయం చేయాలని కలలుగన్నారని అన్నారు.అనంతరం డా సంధ్యారాణి మాట్లాడుతూ, మానసిక ప్రశాంతత కు మూలం ధ్యానం అని అన్నారు. తరువాత అతిథులు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పీజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్ చంద్ర కిరణ్, చీఫ్ వార్డెన్ డాక్టర్ సంధ్యారాణి, వార్డెన్లు మాధురి మోహన్, కల్పన, అధ్యాపకులు రామ్మోహన్, డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ అర్జున్ కుమార్,సిద్ధ రామ గౌడ్, జ్ఞానేశ్వర్, రవీందర్ గౌడ్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై వీసీకి వినతి -నాన్‌చింగ్ సంఘం నాయకులు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో పదేళ్లకు పైగా చాలీచాలని జీతంతో పాలమూరు యూనివర్సిటీలో వివిధ విభాగాలలో ఆఫీసులలో పని చేస్తున్నామన్నారు. తమ సమస్యల పరిష్కరించాలని మంగళవారం పియువిసి లక్ష్మీకాంత్ రాథోడ్ కు వినతి పత్రం అందజేశారు. తమను ఫీజు డిగ్రీ, పీజీ ,బీఈడీ చేసి ఒక కంప్యూటర్ కోర్సుల నైపుణ్యము కలిగి ఉన్నామని, సౌలభ్యం కోసము మా అర్హతలను బట్టి జీతాల పెంపుదల కోసం ఈసీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, తక్షణమే అమలు చేసి పరీక్షను యధావిధిగా నిర్వహించాలని సంఘం నాయకులు వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ , రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి లకు వినతి పత్రం ఇచ్చారు. సంఘం నాయకులు కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కొందరు కావాలని నాన్ టీచింగ్ లో చీలికలు తీసుకొచ్చి అన్యాయం చేయాలని చూస్తున్నారని, ఎంత మాత్రం సహేతుకం కాదని, అధికారులు నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తున్నారని, అలాంటప్పుడు కొందరు అకారణంగా పత్రికా ప్రకటన ఇవ్వడం మమ్మల్ని బాధించిందని, తక్షణమే పరీక్ష నిర్వహించి మా అర్హతలను బట్టి మాకు న్యాయం చేయాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, పాత సంఘం పేరిట ఇచ్చిన వినతిపత్రం కు మాకు సంబంధం లేదని మేము అతి త్వరలో కొత్త కార్యవర్గం ఎన్నుకోనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సత్యం, సూర్య, రాఘవేంద్ర, శ్రీకాంత్, రమేష్, జగదీష్, అభి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించిన. జిల్లా పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %ఖూూ% ఆదేశాల మేరకునారాయణపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామాలలో పోలీసు మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు పోలీసులు ప్రతి నెల చివరి రోజున గ్రామాలలో ప్రజలకు, గ్రామ పెద్దలకు, యువకులకు, విద్యార్థులకు తమ యొక్క హక్కుల గురించి వివరించారు. సమాజంలో ఏలాంటి మూఢనమ్మకాలు లేకుండా కులా,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమే అని ప్రభుత్వ ఆస్తులు అందరికీ సమానంగా వర్తిస్తాయని అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని సూచించారు. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాలలో ప్రజల హక్కుల గురించి ఏలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని చట్ట ప్రకారం సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అధికారులు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవిన్యూ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి మద్దతుగా అచ్చంపేటలో ఇంటింటా ప్రచారం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీచేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి మద్దతుగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 7వ వార్డులో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అభిమానులతో కలిసి మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కి మీ అందరి అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్ రావు, సుంకరి బాలరాజు, గౌస్, పార్టీ సీనియర్ నాయకులు మేదరి సురేష్, నాయకులు శంకర్ మాదిగ, గాలిగూటి జగదీష్, రాజు, కళ్యాణ్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్ :** అనారోగ్యం తో మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్, భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 8,00,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసారు. జిల్లా లోని ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఏ. అయ్యన్న గత సంవత్సరం డిసెంబర్ నెలలో హార్ట్ ఎటాక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు) రూపాయల చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి కుమారుల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓ ని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏ. ఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ నాగేంద్ర కుమార్, ఏ. ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదిలో 92 శాతం ఉత్తీర్ణత 10/10 సాధించిన గురుకుల విద్యార్థులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 92.87 శాతం ఉత్తీర్ణత సాధించారు.మండలానికి చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు.గురుకులం విద్యార్థులు 10/10 సాధించి ప్రతిభ కనబరిచారు.అలాగే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సోఫియా 10/10 సాధించారు.మండలంలో చిన్న చింతకుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో 91. 50 శాతం, ఉంద్యాల 73.68% ,బండర్ పల్లి 92 శాతం, లాల్ కోట 93% ,వడ్డేమాన్ 91 శాతం, కేజీబీవీ 100% , జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 100% ,గౌతమ్ మోడల్ స్కూల్ 100% ,విక్టరీ కాన్సెప్ట్ స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించారు.జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బి మల్లేష్ ,పి చందు యాదవ్ ,బి భువనేశ్ లు 10/10 సాధించారు.గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సోఫియా 10/10, స్పందన 9.8 జిపిఏ సాధించారు.అదేవిధంగా ఉస్రా తహేర్, జి .అఖిల ,కీర్తన విద్యార్థినిలు 9.5 జిపిఏ సాధించారు.గౌతమ్ మోడల్ స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి ప్రిన్సిపల్ రాధిక లు 10/10 సాధించిన సోఫియాను శాలువాతో సత్కరించారు.పదిలో సత్తా చాటిన విద్యార్థులను మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో చత్తా చాటిన బ్రైట్ స్టార్ %డ% లయోలా స్కూల్స్.




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో గల బ్రైట్ స్కూల్ విద్యార్థిని జి.గీతిక డి.లక్ష్మి (టీచర్) రమేష్ టీచర్ల కూతురు.2023..24 సంవత్సరంలో జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో 10/10 మార్క్స్ సాధించి తాను చదివిన స్కూల్ కు మంచి పేరు తీసుకొచ్చి నందుకు గాను. ఐజ ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ రమేష్... బ్రైట్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్తేర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం వారి సమక్షంలో విద్యార్థిని జి. గీతిక ను...కరస్పాండెంట్ శ్రీ మతి ఎస్తేర్ మరియు విద్యార్థిని తండ్రి టీచర్ రమేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. అలాగే ...బ్రైట్ స్టార్ స్కూల్ తో పాటు లయోలా స్కూల్ విద్యార్థిని. తేజ శ్విని కూడా 10 వ తరగతి పరీక్షల్లో 10/10సాధించి తమ సత్తా చాటి తమ స్కూల్ కు మంచి పేరు సాధించి పెట్టారు. ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 10/10 సాధించి ఇట్టి పాఠశాలలే టాప్ వన్ లో నిలవడం అభినందనీయం అంటూ పలువురు విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాల కరస్పాండెంట్ లను ఉపాధ్యాయుల కు అభినందనలు తెలిపారు.

## కృషివేణి విద్యార్థుల ప్రభంజనం



**మక్తల్, మేజర్ న్యూస్:** మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు మరోసారి తన సత్తాను చాటి మక్తల్ పట్టణంలో తమకు ఎవరు సాటి రారని నిరూపించుకున్నారు. మొత్తం 65 మంది విద్యార్థులకు గాను 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రోజా మరియు అమూల్య అనే విద్యార్థినిలు 10/10 జిపిఎ సాధించారు. అలాగే 9.8 నలుగురు, 9.7 ఐదు మంది, 9.5 ఆరుగురు, 9.3 ముగ్గురు, 9.2 ఆరుగురు, 9.0 ముగ్గురు విద్యార్థులు సాధించి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచారు. పాఠశాల 2008లో ప్రారంభించినప్పుడు నుండి ఇప్పటివరకు విశిష్ట ఫలితాలు సాధించి మక్తల్ పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల చైర్మన్ యంయం షరీఫ్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి మరియు ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్ అభినందించారు.

# ఎర్రవల్లి మండల కేంద్రంలో బిజెపి విజయ సంకల్ప యాత్ర

## - బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు ఘనంగా స్వాగతం పలికిన నడిగడ్డ బిజెపి నాయకులు





**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మంగళవారం బిజెపి విజయ సంకల్ప యాత్ర కొనసాగింది విజయ సంకల్ప యాత్రలో ముందుగా ఎర్రవల్లి మండలం బీచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి స్వామి ఆశీర్వాదంతో ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ఎంపీ అభ్యర్థిభరత్ ప్రసాద్ మాట్లాడుతుల్ నేను లోకల్ వాసిని మీ అందరి మధ్యలో వుంటాను కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి వారు ఖమ్మం వాసి. ప్రజల అవసరలు ఉంటే ఖమ్మం వెళ్లి కలుస్తారా.లోకల్ వాసి ఐనా నన్ను కలుస్తారా సిరిపూర్ లో ప్రజల వద్దు అని పంపిస్తే నాగర్ కర్నూలు పార్లమెంట్ కి వచ్చారు. నరేంద్ర మోడీజీ నాయకత్వం లో పేద ప్రజల కోసం పని చేస్తున్నాటువంటి పార్టీ బీజేపీ . ప్రజల ఆశీర్వాదం ఇచ్చి నగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి గా గెలిపిస్తే ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తాను. మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకువివిధ పథకాలు అమలు చేస్తాం ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో జన ఔషధ కేంద్ర ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తాం యువతకు పారదర్శకంగా ప్రభుత్వ ఖాళీల భర్తీని కొనసాగిస్తాం రైతులకు పసల్ బీమా యోజన ద్వారా నిరంతరంగా ఆర్థిక సాయం చేస్తాం ఆయుష్మాన్ భారత్ ఉచిత వైద్య సేవలు అందిస్తాము అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండలం అధ్యక్షులు %వా% జగదీష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అలంపూర్ ఇంచార్జి అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి ఎర్రవల్లి మండల ఇంచార్జ్ రాజగోపాల్ ఎస్సీ మోర్చా సంపత్ మండల ఉపాధ్యక్షులు శివరాం రెడ్డి మండల ప్రధాన. ఎర్రవల్లి రాజేష్. కార్యదర్శి అశోక్ మండల కార్యదర్శి నరేష్ జనార్దన్ రెడ్డి మహేష్ వెంకటేష్ పోలింగ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఆగస్టు 15 నాటికి రుణమాఫీ అమలు చేస్తాం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని ముచ్చింతల, పుట్టపల్లి ,వెంకంపల్లి, వెంకటగిరి, ఇస్రాంపల్లి, గ్రామాలలో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి గ్రామ గ్రామాలలో ఉన్న ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు సాగునీరు తీసుకొచ్చి భీమా భూములను సస్యశ్యామలం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని జిఎంఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆగస్టు 15 నాటికి ఏకకాలంలో రైతుల రుణమాఫీ అమలు చేసి తీరుతామని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకుల బాగుపడతాయని, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడి పార్టీని గల్లి నుంచి ఢిల్లీ వరకు మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. 6 నుంచి 8 నెలల్లో మీకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే బాధ్యత మాదే అన్నారు. 6 గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలను పూర్తి చేశామని, కరెంటు బిల్లు ఎవరు కట్టొద్దని, కట్టమని ఎవరైనా అడిగితే మా ఎమ్మెల్యే కట్టొద్దని చెప్పడని చెప్పండి. గత ప్రభుత్వం అసమర్థత వల్ల లాభాలలో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా చేసి, కాలి బిందె చేతికిచ్చి వెళ్లారని అన్నారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు పాలమూరు ముద్దుబిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించాలని ప్రయత్నం చేస్తున్నారని , అటువంటి ప్రయత్నాన్ని మనం తిప్పి కొట్టి వాళ్ళకి బుద్ధి చెప్పాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు . అదేవిధంగా వివిధ గ్రామాల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండలాధ్యక్షులు అంజిల్ రెడ్డి ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మాజీ జెడ్పీటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, ముచ్చింతల గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, భగవంతుడు, సత్యం, పుట్టపల్లి బాబు రెడ్డి, శేఖర్ పుట్ట నాగరాజ్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇస్రంపల్లి రసూల్ సలాం పాష, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ , ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, మరియు వివిధ గ్రామాల నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న లా కాలేజీపై చర్యలు తీసుకోవాలి - గజరాజుల తిరుమలేష్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న లా కాలేజీపై చర్యలు తీసుకోవాలని 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పీర్లగుట్టలో నూతనంగా ఏర్పడిన ఎస్‌డీఎంలా కాలేజీ ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గజరాజుల తిరుమలేష్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా కాలేజీ నిర్వహిస్తు యూనివర్సిటీ అధికారులు తనిఖీలు చేయకుండానే అనుమతులు ఇచ్చి, విద్యార్థులతో డెవలప్మెంట్ ఫీజు పదివేల రూపాయలు అటెండెన్స్ ఫీజు , ఇతర రకరకాల ఫీజుల పేర్లతో విద్యార్థులతో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అదుపు చేశారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న సమస్యను పరిష్కరించాలంటూ కళాశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో లా కాలేజ్ స్టూడెంట్ కళ్యాణ్, గోపాలకృష్ణ,శరత్ గౌడ్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే. అభివృద్ధి సాధ్యం : రెండు లక్షల రుణమాఫీ కంపెనీ సరి చేస్తాం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే. జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి.అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల పరిధిలోని గూర కొండ. మినోగోని పల్లి గోపులాపూర్ గుడిబండ. తదితర గ్రామాలలోని మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి. చెల్లా వంశీచందర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తెలంగాణ ప్రజలకు అభివృద్ధి సాధ్యమని. 6 గ్యారంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని మీగి తా గ్యారెంటీలు కూడా అమలు చేస్తామని వారు తెలిపారు. మిగతా పార్టీ కార్యకర్తలు నాయకులు లేనిపోని అబద్ధాల మాటలు చెప్తారు ఎవరి మాటలు నమ్మొద్దు. ఇప్పటివరకు ఏ అభివృద్ధి చేశారో అందరం చూశాం. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ తొ గెలిపించుకోవాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా మన కోసమే కృషి చేస్తున్నారని వారు అన్నారు... ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి కౌకుంట్ల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి. ఆది హనుమంత్ రెడ్డి. మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాలలో సెయింట్ మేరీస్ స్కూల్ సత్తా... టాప్ మార్కులు ఎన్నంటే!



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో మిడ్జిల్ సెంట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ జోసెఫ్ పేర్కొన్నారు పదిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు మెహవిన్ ఫాతిమా. అక్షయ. 10/10 మార్కులతో మండల స్థాయి టాప్ ర్యాంకర్లుగా నిలిచారు 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జోసెఫ్ మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 57 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలకమైన టీచర్లను విద్యార్థులకు నియమించడం వల్ల పదో తరగతిలో మండల స్థాయిలో టాప్ ర్యాంకర్లుగా నిలవడం గర్వంగా ఉందని కరస్పాండెంట్ జోసెఫ్ తెలిపారు. అనంతరం టాప్ ర్యాంకర్లుగా నిలిచిన విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శినిష్. ప్రిన్సిపాల్ లింగం. ఉపాధ్యాయులు జోసెఫ్ రవికుమార్ ప్రకాష్ సుకుమార్. హేమలత. నస్రిన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## మండలటాపర్‌గా నిలిచిన వీరభద్ర విద్యార్థులు




**కోయిలకొండ మేజర్ న్యూస్:** పదో తరగతి ఫలితాలలో మండల కేంద్రంలో ఉన్న వీరభద్ర హై స్కూల్ చెందిన విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. పదవ తరగతిలో9.5 మార్కులు సాధించిన విద్యార్థులు అస్మత్, కరుణ్, శ్రీకాంత్, వెన్నెల, ఫాతిమా విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. మండల టాపర్లుగా మార్పులు సాధించిన విద్యార్థులను మాజీ సర్పంచ్ కృష్ణయ్య శాలులతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర విద్యాసంస్థల చైర్మన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ రాజేష్, శ్రీనివాసులు, కృష్ణయ్య, రాజారెడ్డి, శంకరయ్య, ఈశ్వర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్

### - విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ నరేందర్ జీ



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** పదవత రగతి ఫలితాల్లో మార్కులు సాధించిన విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జీ తెలిపారు. శ్వేతా వితమైన హై స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు జే. నందిని9.5, పి .ఉదయ్ కుమార 9.5 సాధించడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి మొత్తం విద్యార్థులు 32 మంది ఉండగా 32 మంది విద్యార్థులు పదో తరగతి విద్యార్థులు 100% రిజల్ట్ సాధించడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో 100% సాధించిన విద్యార్థులను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ అభినందించారు.

## శ్రీ సాయి స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే, డీఈవో



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలతో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు రెండు 10/10 %+ూా% సాధించిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థినీలు బి.అక్షర, యస్.దివ్య లను ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, డీఈఓ అబ్దుల్ ఘని సీవీఆర్ బంగ్లాలోఅభినందించారు.భవిష్యత్తులో మంచిగా చదివి పేట జిల్లాకు జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు శేషమ్మ,మురలీధర్, కవిత,గోపాల్ రెడ్డి, సురేంద్రనాథ్, ప్రిన్సిపాల్ బాలప్ప,ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహా, సురేందర్ గౌడ్, హరీష్, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు




**కౌకుంట్ల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో కౌకుంట్ల మండలంలో అప్పంపల్లి, కౌకుంట్ల, పేరూర్, గ్రామాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగులతో కూడిన ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. దీన్నిబట్టి చూస్తే ఖుషి పట్టుదల, సాధించాలనే తపన ఉండాలి గాని చదువు చదివేందుకు పేదరికం ఏ మాత్రం అడ్డు కాదు అనే అక్షర సత్యాన్ని ఈ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిరూపించారు. మండల టాపర్ గా అప్పంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కి 9. 0 ఉత్తీర్ణత, కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 8.8 ఉత్తీర్ణత, పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థికి 8.7 ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన, కే నవనీత డాక్టర్ ఆఫ్ కురుమన్న, 8.8, ఎస్ శ్రీవాణి డాటర్ ఆఫ్ కురుమూర్తి, 8.8, కే అరుణ్ కుమార్ సన్నాఫ్ రామాంజనేయులు, 8.8, టీ /యం.యు. నవ్య డాటర్ ఆఫ్ సాయిలు 8.7, గ్రేట్ పాయింట్లు సాధించారు. ఈ విద్యార్థులను కౌకుంట్ల మండల గ్రామ ప్రజలు మరియు కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహరాజ్ అభినందించారు.

## తపోవన్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**దేవరకద్ర,కౌకుంట్ల మెజార్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలో తపోవన్ పాఠశాల నందు మెరిసిన ఆణిముత్యం. తపోవన్ పాఠశాలలో చదువుతున్న నాగారం గ్రామానికి చెందిన సంధ్య 9.8 జీపీఎ సాధించి దేవరకద్ర మండల్ టాపర్ గా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన సాయి కీర్తన 9.7 అజయ్ నందన్ 9.7 నవ్యత 9.5 గ్రేట్ పాయింట్లు సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటీ నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు ఇంతటి ఘనత సాధించడం అభినందనీయమని , అదేవిధంగా ఇదే స్ఫూర్తితో పట్టుదలతో మరింత ముందడుగు వేసి, అనుకున్న లక్ష్యాన్ని సాధించి, మా పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి తెలిపారు.

## పది ఫలితాలలో బ్రైట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణ కేంద్రంలోని బ్రైట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ ఓం ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. బి. హర్షవర్ధన్ 9.8, కె.హర్షితా రెడ్డి9.8, బి. అద్వైత్ రెడ్డి 9.7, వి. నవ్య 9.5, ఎ.తేజశ్రీ 9.5,ఎన్. అఖిల్ 9.5, పి .డానరోస్ 9.5, కె.సాయి ప్రణవ్ 9.3, ఎస్.పరేశ్ 9.3,ఎస్.నీరజ్ 9.3,డి.యశశ్విని 9.0 పోయింట్స్ సాధించారు. పరీక్షకు 27 మంది విద్యార్థులు హాజరవుగా మొత్తం 100% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం జిపిఏ మెరుగుపరచడానికి దోహదపడిన పాఠశాల ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థులను కరస్పాండెంట్ జైన రాఘవేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## పదిలో విద్యార్థునులదే పైచేయి.9.5 మండల టాపర్ గా శ్రీవల్లి, రాణి ,యమున




**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల విడుదలైన సందర్భంగా నవాబ్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థునులు శ్రీవల్లి, రాణి,యమున లు మండల టాపర్ లుగా రెండవ స్థానంలో మనీషా శ్రావణి మహేష్ నాయక్ యార అనిత లు ఉత్తీర్ణత సాధించారు అని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలిపారు.

## పదిలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులు



**లింగాల, మేజర్ న్యూస్:** పదోతరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరుచుతూ అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మండల వ్యాప్తంగా 349 మందికి గాను 335 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.14 మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెలయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, అంబటిపల్లి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 100% ఉత్తీర్ణత పొందాయి. అంబటి పల్లి పేరు మీద అచ్చంపేటలో ఉన్న అంబటిపల్లి కి చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి నవీన్ 10 జిపిఎ గ్రేడ్ సాధించి సత్తా చాటాడు. మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థిని కావ్య అత్యుత్తమంగా 9.5 జిపిఏ గ్రేడ్ సాధించి తన ప్రతిభ చాటుకుంది. టీఎస్ డబ్ల్యూఆర్ ఎస్ విద్యార్థి అశోక్ అదేవిధంగా అంబటిపల్లి హై స్కూల్ విద్యార్థిని అశ్వనీ అత్యుత్తమ జిపిఏ 9.3 గ్రేడ్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ 9 జిపిఏ గ్రేడ్ సాధించి ప్రతిభ కనబరిచారు. లింగాల జడ్పీహెచ్ఎస్ 109 కి 99 మంది ( 91%)పాసవ్వగా అక్షిత 8.8 జిపిఏ గ్రేడ్ సాధించింది. అంబటిపల్లి హై స్కూల్ 40కు 38 మంది(95%) ఉత్తీర్ణులు కాగా నందిని 9.2 నందిని 8.8 జిపిఏ గ్రేడ్ పొందారు. కేజీబీవీ 39కు 37 మంది(95%) పాసవ్వగా చంద్రకళ ,శివమ్మలు 9.2 అనూష 9.0 జిపిఏ గ్రేడ్ మార్కులు సాధించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 78 కు 78 మంది 100% ఫలితం సాధించింది. బాలికల ఆశ్రమ పాఠశాల 12కు 12 ఉత్తీర్ణులై (100%), అంబటిపల్లి బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 71 కు 71 ఉత్తీర్ణులై100% ఫలితం సాధించినట్లు ఎంఈఓ చంద్రుడు తెలిపారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పలువురు అభినందించారు. మెరుగైన ఫలితాలు సాధించం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కొండాపూర్ గురుకులంలో 100 శాతం ఉత్తీర్ణత : హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ రాజారాం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు మంగళవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. రాజారాం తెలిపారు. తమ పాఠశాల నుండి మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో ఎం.బబ్లు నాయక్, 10/10, కొర్రా తరుణ్ 10/10, కట్రావత్ శ్రీనివాస్ 10/10 జీపీఏ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. నాగమణి విద్యార్థులను అభినందించారు. సబ్జెక్టు టీచర్ల నిరంతర పర్యవేక్షణ, ప్రణాళికయుతమైన విద్యా బోధన, విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రభుత్వ సహకారం వల్లనే తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన జ్ఞాన భారతి విద్యార్థులు




**పాలమూరు మేజర్ న్యూస్ :** మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని జ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయడంక మోగించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, సహకరించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులను జ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్, మహబూబ్నగర్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు బి.లక్ష్మణ్ అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ బి కిరణ్ పై మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధనలు, ప్రత్యేక తరగతులు నిర్వహించడం వల్ల ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పని చేస్తామన్నారు.

## బిజెపిలో మాజీ సర్పంచ్ చేరిక



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని నసరుల్లాబాద్ తండా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తో పాటు పలువురు డిఆర్ఎస్ నాయకులు బీజేపీ జడ్చర్ల ఇన్చార్జ్ ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిసాన్ మోర్చా మురళి కృష్ణ, జడ్చర్ల బీసీ సెల్ ప్రతినిధి అమర్ నాథ్ గౌడ్, బిజెవైఎం నాయకులు శ్రీనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** చెన్నూరు గ్రామానికి చెందిన సభావత్ రమీ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన సభావత్ రమీ హైదరాబాదులో చనిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల ఇన్చార్జి మంద సత్యశిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు.

## కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నాయకుల భారీ చేరికలు



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శేరుపల్లి గ్రామం నుంచి మాజీ ప్రజాప్రతినిధులు.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకుల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిన్న సాయంత్రం 04:00 గంటలకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన చేరికల కార్యక్రమంలో శేరుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య, మరియు తాజా మాజీ ఉపసర్పంచ్ ఈశ్వరయ్య, మరియు మాజీ ఉపసర్పంచ్ గోవింద్, యువ నాయకులు పెంటయ్యలతో పాటు మరో 50 మందికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, పట్టణ నాయకులు వహిద్దిన్, గోవింద్ మరియు శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో అండర్ 58 క్యాటగిరి లో సిల్వర్ మెడల్ సాధించిన మాందాపురం రేవంత్ రెడ్డి



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** వనపర్తి మండలం చిమన గుంట పల్లి గ్రామానికి చెందిన మాందాపురం రేవంత్ రెడ్డి తండ్రి మాందాపురం రాజేశ్వర్ రెడ్డి ఏప్రిల్ 28వ తేదీన రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన అండర్ 58 తైక్వాండో పోటీలలో ఆల్ ఇండియా సిల్వర్ మెడల్ సాధించారు. తైక్వాండో మాస్టర్ ప్రభాకర్ గౌడ్ దగ్గర రేవంత్ రెడ్డి శిక్షణ పొందారు. సిల్వర్ మెడల్ సాధించిన మాందాపురం రేవంత్‌రెడ్డిని మాస్టర్ ప్రభాకర్ గౌడ్, చిమనగుంట పల్లి గ్రామ ప్రజలు అభినందించారు.

## కాంగ్రెస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి కి ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి చల్ల వంశి రెడ్డి గుర్తు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జి. రవికుమార్ యాదవ్, చక్రపాణి రెడ్డి ముష్టి లక్ష్మయ్య ఉదయ్ కుమార్ గుజ్జల్లి కృష్ణయ్య నరసింహారెడ్డి వాకిటి శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, నరేష్, రాము, వేణుగోపాల్, లక్ష్మణ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మారెప్ప, వాబయ్య రాజు, ఆనంద్ ,మౌలాలి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పని సరిగా పాటించాలి : కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లోని సమీకృత సముదాయాల భవనంలోని సమావేశమందిరము లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు, రుచేశ్ జైవన్షి, వ్యయ పరిశీలకులు సౌరబ్, అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశీలకులు రుచేశ్ జైవన్షి, వ్యయ పరిశీలకులు సౌరబ్,, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, ఉదయ కుమార్, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ 12(%ాజ%) పార్లమెంట్ నియోజవర్గం సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు , సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజల 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సీ%-% విజల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థులకు సులభమైన పద్ధ తిలో "సువిధ యాప్" ద్వారా అనుమతులు ఇవ్వనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, ఇంటింటి ప్రచారం, డిస్ప్లే బ్యానర్స్, బారికేడ్లు, ఫ్లాగ్స్ అనుమతులకు సులభతరంగా ఒకే చోట 48 గంటల్లో అనుమతులు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తెలిపారు. ఆర్వో కార్యాలయాల వద్ద నియోజకవర్గం నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న అధికారిని నియమించడం జరుగుతుందని.. .వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎలాంటి శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా అనుమతులు పారదర్శకంగా జారీ చేస్తారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమయంలో పార్టీల అభ్యర్థులు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తమ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పార్టీల అభ్యర్థులు కు విజ్ఞప్తి చేశారు.

## మల్లు రవి గెలుపు కు కృషి చేయాలి : సి.పి.ఐ.రాష్ట్రకార్యదర్శివర్గసభ్యుడు బాల్ నర్సింహ్మా




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణ చారి భవన్ లో 3 వ తేదీన శుక్రవారంనాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం స్థాయి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల,సిపిఐ జిల్లా సమితిసభ్యుల సమావేశం నాగర్ కర్నూల్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుఏం బాల నరసింహ తెలియజేశారు ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం కోసం కృషి చేయుటకు అన్ని గ్రామాలలో కార్యకర్తలను సమాయత్తం చేయుట కొరకు పార్లమెంటరీ పరిధిలోని నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి జిల్లా గద్వాల జిల్లా రంగారెడ్డి జిల్లా పరిధిలోని నాయకులతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నాం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే, నారాయణ హాజరవుతున్నారని కావున నాయకులందరూ సకాలానికి హాజరు కావలసిందిగా ఏం బాల నరసింహ ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## మేడే కరపత్రాన్ని విడుదల చేస్తూ ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి జమ్మి చేడు కార్తీక్



**గద్వాల మేజర్ న్యూస్** సిపిఐ ( ఎం.ఎల్ ) మాస్ లైన్ ప్రజా పంత ఆఫీసులో మేడే కారపత్రాన్ని విడుదల చేస్తూ ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి జమిచేడు కార్తీక్ మాట్లాడుతూ. 138వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాలు ,కార్మిక వాడల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో ఎర్రజెండా ఎగురవేసి కార్మిక వర్గానికి మేడే విశిష్టతను వివరించాలని ఆయన కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మిక వర్గం వీరోచితంగా పోరాటం చేసి ఎనిమిది గంటల పని సాధించుకున్న రోజని. ఆ రోజునే ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరపాలని నిర్ణయించారని. ఆనాటి నుండి మేడే ను ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారని. నేటి ప్రభుత్వాలు ప్రధానంగా మోడీ ప్రభుత్వం మేడే విశిష్టతను విచ్ఛిన్నం చేయడానికి విశ్వకర్మ జయంతి సెప్టెంబర్ 17న చేయాలని. వీరుల త్యాగాన్ని పోరాటాన్ని తగ్గించి మేడేను అస్థిరపరిచే కుట్రలో భాగంగా మేడే సెలవు దినాన్ని కూడా రద్దు చేసిందని .మోడీ హయాంలో కార్మిక చట్టాలను యాజమాన్యాలకి అనుకూలంగా మార్చాడని, ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచడనీ, కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపాడని .అందుకే మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని.ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంజిపేట కోళ్ల అంజి వెంకటొంపల్లి రంగస్వామి జమ్మన్న రాము అసలు నర్సింలు కొండాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ : ఏఎస్పి రామేశ్వర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** శాంతిభద్రత పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని నాగర్ కర్నూల్ ఏ ఎస్పీ రామేశ్వర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్, గచ్చుబావి, హనుమాన్ నగర్ ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఇంటి లో ఉన్న వారి ఆధార్ కార్డులు, వాహనాల పత్రాలను పరిశీలించారు, సరైన పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఓ దుకాణంలో 18 బీర్లు, 10 విస్కీ బాటిల్స్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏ ఎస్పి రామేశ్వర్ మాట్లాడుతు ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన, నిషేధిత వస్తువులు విక్రయించిన, వినియోగించిన చర్యలు తప్పవని హెచ్చరించారు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు, ప్రశాంతత వాతావరణంలో పార్లమెంటు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు, అసంఘటిత చర్యలకు తావు లేకుండా పోలీసులు ఎప్పటికప్పుడు గస్తి నిర్వహించాలన్నారు, కార్డెన్ సెర్చ్ లో పట్టుబడిన వాహనాలకు సరైన పత్రాలు చూపించు వాహనాలు తీసుకుపోవాలని ఎస్పి రామేశ్వర్ సూచించారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి, వెల్దండ సిఐలు నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి ,ఎస్ఐలు మాధవరెడ్డి, మహేందర్, వీరబాబు, రాజశేఖర్, రవి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి



**వనపర్తి క్రైమ్ , మేజర్ న్యూస్ :** పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న పద్మనాభ రెడ్డి ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. వనపర్తి జిల్లా పానుగల్ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ దొడ్ల పద్మనాభ రెడ్డి, పిసి 1295 1989 బ్యాచ్‌లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల 3 నెలల 27 రోజులు సర్వీసు పోలీసుశాఖలో అమూల్యమైన సేవలు అందించి మంగళవారం పదవీ విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి శాలువాలతో దొడ్ల పద్మనాభ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీ చేశారని ఆమె తెలిపారు. పదవీ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆమె సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సెక్షన్ సూపర్డెంట్ ను ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ , అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి , వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ,అప్పలనాయుడు ,పానుగల్ ఎస్ఐ వేణు, సూపరింటెండెంట్ లు ఇంతియాజ్, అశోక్ శెట్టి, రాజేందర్ లు పాల్గొన్నారు.

## నియామక పత్రనీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య చేతుల మీదుగా అందుకుంన్న ఎస్.కె రఫీ



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గ మైనారి టీ అబ్జర్వర్ గాఎస్ కే రఫీ నియమించడంపై రఫీ మాట్లాడుతూ నా పై ఇంత బాధ్యత ను గుర్తించి ఇచ్చిన మా నాయకురాలు జడ్పీ చైర్పర్సన్ కి ఏఐసీసీ మైనారిటీ వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మీ కి ఎస్ ఎ సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అయిన మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించే దిశగా బాధ్యతగా పనిచేస్తామని ఆయన అన్నారు.

## తాడిపర్తి గ్రామానికి చెందిన దాదాపు 130 మంది బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడపత్రి గ్రామానికి చెందిన దాదాపు 130 మంది బిఆర్ఎస్, బిజెపిపార్టీ నాయకులు హైదరాబాదులోని గాంధీభవన్ ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చైర్మన్ జగ్గారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసే పథకాలు అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో కలుస్తున్నారని అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలవబోతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాలపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ వనపర్తి బి కృష్ణ కౌన్సిలర్ పద్మ పరశురాం నరసింహ కుమార్‌తో పాటుమాజీ సర్పంచి జోగు శాంతన్న తదితరులున్నారు.

## గంధం బాలరాజు అకాల మరణం టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని హరిజనవాడ 21వ వార్డు టిఆర్ఎస్ పార్టీ వార్డు కార్యదర్శి గంధం బాలరాజు మరణం టీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, ఆ వార్డులో పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేమని టీఆర్ఎస్ నాయకులుకొనియాడారు. గంధం బాలరాజు మరణ వార్త తెలిసిన వెంటనే టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాలరాజు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి , కుటుంబాన్ని ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని, పార్టీకి పని చేసిన ప్రతి కార్యకర్తనుపేరుపేరున గుర్తించుకుంటామని అన్నారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో మృతుని కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి వెంట టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ 21వవార్డు ఇంచార్జి గంధం విజయకుమార్, 21 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి. తిరుపతయ్య, ఫజల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాము, ఈరపోగు మన్యం, 21వ వార్డు ప్రజలు ఉన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ పరిజ్ఞానంతో ఫోన్ గుర్తింపు బాధితునికి అప్పగింత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం చాకలి పల్లి గ్రామానికి చెందిన కమ్మరి విష్ణు చారి పడిపోయిన సెల్ ఫోను సి ఈ ఐ ఆర్ పోర్టల్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ దామోదర్ రెడ్డి లు తెలిపారు ఈనెల 23న చాకలి పల్లి గ్రామానికి చెందిన విష్ణు చారి గోపాల్పేట కుస్తుండగా తన సెల్ ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పరిజ్ఞానంతో ఫోన్ గుర్తించినట్లు ఎస్సై తెలిపారు ఫోన్ విలువ దాదాపు 16 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు ఈ సందర్భంగా పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంబడే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సీఈఐఆర్ పరిజ్ఞానంతో గుర్తించేందుకు అవకాశం ఉంటుందని ఎస్ఐ వివరించారు.

## మహిళ హత్య కేసులో నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలింపు

### - జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 25, 26 తారీకు అర్ధరాత్రి మధ్యలో మహిళ హత్యకు సంబంధించిన నేరం జరిగినది అట్టి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మంగళవారం మధ్యాహ్నం ప్రెస్ మీట్ ద్వారా నిందితుడి వివరాలు వెల్లడించారు. నిందితుడైన ఎనికల లక్ష్మప్ప దామరగిద్ద గ్రామంలోని లక్ష్మి నగర్ కాలనీకి చెందినవాడు ఇతని యొక్క భార్య 08 సం.ల క్రితమే చనిపోయింది. మరియు ఇతని పిల్లలు ఒక పెద్ద కూతురు వివాహమైనది ఆమె కర్ణాటకలో ఉంటుంది మిగతా పిల్లల హైదరాబాదులో ఉంటున్నారు నిందితుడు లక్ష్మప్ప ఒక్కడే మేస్త్రి పని చేస్తూ దామరగిద్దలో తన సొంత ఇంట్లో ఉంటున్నాడు. నిందితుడు లక్ష్మప్పకు కల్లు తాగే అలవాటు కలదు ఇతను ప్రతిరోజు దామరగిద్దలో కల్లు దుకాణంవద్ద ఎప్పుడు కల్లు తాగేవాడు ఈ నెల 25వ తారీకు నాడు ఉదయం 1100 గంటల ప్రాంతం లో నరసింహులు గౌడ్ కల్లు దుకాణం వద్ద కల్లు తాగుతుండగా ఒక మహిళ ఒక చిన్న ఆడ పిల్ల తో కలిసి వచ్చి నా దగ్గర డబ్బులు లేవు కొంచెం కళ్ళు పోపియ్యమని అడగగా అతను ఆమెకు కల్లు తాపించినాడు అప్పుడు ఆమె తన పేరు సవిత అని చెప్పింది తర్వాత ఇద్దరు ఒకరి ఫోన్ నెంబర్ ఒకరు తీసుకొన్నారు తర్వాత ఇద్దరు కలిసి నడుచుకుంటూ లక్ష్మప్ప ఇంటి వద్దకు వెళ్లిన తర్వాత లక్ష్మప్ప కు ఆమెను ఎలాగైనా అనుభవించాలని ఆమెతో నువ్వు మీ పాపను మీ ఇంటి దగ్గర వదిలివచినట్లయితే నేను నీకు మల్లి కల్లు తాపిస్తాను అని చెప్పినాడు దాంతో ఆమె తన కూతురును పక్క ఇంట్లో వదిలి తిరిగి అందాజ మధ్యాహ్నం 2 గంటలకు లక్ష్మప్ప ఇంటికి వచ్చి నాకు మల్ల కల్లుబోపియమని అడిగింది దాంతో లక్ష్మప్ప ఆమెను అక్కడే పెట్టి కలుదుకాణం వద్దకు వెళ్లి కళ్ళు తీసుకొని వచ్చాడు ఆ క్రమంలో అతనికి ఆమె పైన వున్న వ్యామోహంతో ఆమెను ఎలాగైనా అనుభవించాలి అనుకున్నాడు తర్వాత ఆమెను కల్లు తాగిన తర్వాత తనతో గడపమని అడగగా అందుకు ఆమె ఒప్పుకోకపోతే మొదట బెదిరించి ఆమెను అనుభవించినాడు తర్వాత కొంతసేపటికి మరలా అనుభవించడానికి చూడగా ఆమె ఒప్పుకోలేదు అప్పుడు లక్ష్మప్ప ఏమనకుండా ఉండి కొంతసేపటికి ఆమె పడుకున్న తర్వాత తాను చేసిన పని బయటపడుతుందని మరియు ఆమె తనని అనుభవించనియ్యలేదని కోపంతో ఆమె పడుకొన్న తర్వాత రాత్రి సుమారుగా 2 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న గొడ్డలి కర్రతో కొట్టాగా, ఆమె తలకు బలమైన రక్త గాయం అయి కొద్ది సేపటికి ఆమె చనిపోయింది అని నిర్ధారణ చేసుకొన్నాడు అప్పుడు ఆమె వద్ద వున్న ఫోన్ ను ఇంటి పక్కలో ఉన్న పొలంలోకి విసిరాడు. ఆ తర్వాత లక్ష్మప్ప తన అక్క కొడుకు పెళ్ళి కర్ణాటకలోని కేసారం గ్రామంలో ఉన్నందువల్ల 26 వ తారీకు శుక్రవారం తెల్లవారుజామున, శవాన్ని అక్కడే తన ఇంట్లో వుంచి అక్కడినుండి వెళ్లిపోయినాడు తర్వాత అదే రోజు సాయంత్రం ఇంటికి వచ్చి దామరగిద్దలో జోగు బాలప్ప అనే వ్యక్తి చనిపోవడంతో అక్కడ రాత్రి ఉండి అక్కడి నుండి ఉదయం ఇంటికి వచ్చినాడు అప్పుడు ఇంట్లో ఉన్న శవం వాసన వస్తుండటం చూసి భయమేసి నిందితుడు డయల్ 100 కు ఫోన్ చేసి మా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎవరో వ్యక్తులు తాళం పగలకొట్టి ఒక చనిపోయిన ఆడ మనిషిని ఇంట్లో పండపెట్టినాడు అని చెప్పి నాడు తర్వాత పోలీసులు వచ్చినక ఇట్టి అబద్ధం విషయం చెప్పి బయటకు వెళ్ళిపోయాడు మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద అతను ఉండగా పోలీసు వారు పట్టుకొని తమదైన శైలిలో విచారించగా అతను చేసిన నేరం ఒప్పుకొని సవితను చంపడానికి ఉపయోగించిన గొడ్డలి కర్ర, సెల్ఫోన్లను చూపించినాడు వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు లక్ష్మప్పని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు. ఇట్టి కేసును చేదించడంలో కృషి చేసిన డీఎస్పీ ఎన్ లింగయ్య, %జ×% శివ శంకర్ దామరగిద్ద %ా×% వసంత మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అభినందించారు.

## పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని జమ్మిచేడు సి ఎన్ జి ఫంక్షన్ హాలో జరిగిన నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గద్వాల నియోజకవర్గం లోని మండల,గ్రామ,మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశం జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి,ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పని చేయాలని, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తు...మరో 5 గ్యారంటీ లకు శ్రీకారం చుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని,6 గ్యారంటీలు పక్కగా లబ్ధిదారులకు అందజేయడనికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని, కొంతమంది మురు?లు ప్రభుత్వంపై బురద చెల్లె ప్రయత్నాలు చేస్తూ అమలు చేయడం లేదని అసత్య ప్రచారం చేస్తుందని ఎవరు కూడ అపోహలకు గురి కావాలసిన అవసరం లేదు,మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం పార్లమెంటు ఎన్నికల కోడ్ రావడంతో కొన్ని పథకాలు అమలు కాలేదని, ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్, గట్టు తిమ్మప్ప,బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,గట్టు కృష్ణమూర్తి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల సభకు బయలుదేరిన జటప్రోలు గ్రామ మాదిగ యువకులు



**పెంట్లవేల్లి మేజర్ న్యూస్:** ఆర్ఎస్పీ తోనే మాకు జ్ఞానం దొరికింది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నుఎంపీగాగెలిపించుకుంటాం పెంట్లవేల్లి మండలం జటప్రోలు గ్రామ ఎస్సీ మాదిగ కాలనీ యువకులు కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో మంగళవారం మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే అంబేడ్కర్ జగ్జీవన్ రామ్ ల జయంతి ఉత్సవాలను పట్టణ మాదిగల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ మహనీయుల సభకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలవడానికి పెద్ద ఎత్తున బయలుదేరిన పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామ ఎస్సీ కాలనీ మాదిగ యువకులు. అలాగే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారాస పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయ్యి ఉండడంతో యువకులు ఇంకా ఎక్కువ ఉత్సాహం చూపించి మేము ఆయన ఆధ్వర్యంలోనే గురుకులాల హాస్టల్లో చదివి మంచి జ్ఞానాన్ని నేర్చుకున్నామని వారు తెలియజేశారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కొరకు పెద్ద ఎత్తున ప్రచారాలు కూడా నిర్వహిస్తామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ మాదిగ కాలనీ యువకులు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల లో బీజేపీ ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ ను గెలిపించండి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ ను గెలిపించలి అని బీజేపీ పార్టీ మండల శ్రేణులు ప్రచారం ప్రారంభించారు, మంగళవారం చెన్నారం గ్రామంలో బూతు అధ్యక్షులు భాను ప్రసాద్ మరియు బీరయ్య ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది.వారు ప్రచారంలో మాట్లాడుతూ దేశ సమైక్యత కు,ఆర్థిక అభివృద్ధి కి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారు.దేశ రక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నారు.అందుకే మళ్ళీ దేశ ప్రధాని గా ఆయనే ఉండాలి అని అందుకు మన ఎంపీ నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థికి తప్పక ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిల్ మెంబర్ చిత్తారి ప్రభాకర్ హాజరు కావడం జరిగింది వారితోపాటు జిల్లా అధికార ప్రతినిధి మనీ వర్ధన్ సాగర్, మండల అధ్యక్షులు అజయ్ గౌడ్, మాజీ బీజేవైఎం మండల అధ్యక్షులు సాయి శంకర్, గోపాల్పేట మహిళా మోర్చా అధ్యక్షురాలు అరుణ , రాము, మాసూమ్, లింగం బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం చేపట్టిన మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఇంటింటికి తిరుగుతున్న ఎమ్మెల్యేకు పట్టణవాసులు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థుల బరిలో నిలబడిన డాక్టర్ మల్లు రవికి అత్యంత విలువైన మీ ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెక్కెం చెరువును సందర్శించిన జూపల్లి అరుణ్ బాబు

### - జరిగిన నష్టానికి ప్రత్యామ్నాయం మార్గం చేస్తాం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం చెరువును సందర్శించిన జూపల్లి అరుణ్ బాబు. గత వారం నుంచి బెక్కెం చెరువులో చేపలు నీళ్లు లేక చనిపోతున్నాయని దానివల్ల మత్స్యకారుల తీవ్ర నష్టాన్నికి గురవుతున్నారని తెలుసుకొని స్వయంగా తానే వచ్చి చెరువు సందర్శించి మత్స్యకారులతోని జరిగిన నష్టంగురించి మాట్లాడి తెలుసుకుని అధికారులతోని మాట్లాడి మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులు మాట్లాడుతూ చెరువు లోతు లేకపోవడం తీవ్ర ఎండల వల్ల చెరువులోని నీటి తగ్గిపోవడం జరుగుతుంది దీనివల్ల చాపలు చనిపోతున్నాయని ఈ చెరువు పైనే మత్స్యకార కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని దయచేసి అధికారులతో మాట్లాడి బెక్కెం చెరువును పూడికతీస్తే కొంతవరకు ఈ నష్టం జరగకుండా ఉంటుందని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కల్యాణ్ కుమార్, చిదంబర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, రామచంద్ర రెడ్డి, ఈదన్న యాదవ్, రంజిత్ కుమార్, చెరువు సొసైటీ సభ్యులు బాలకిష్టయ్య, తిరుపాలు, మహేష్, శాంతయ్య, కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనొద్దు

### - డిఎల్‌పిఓ శ్యాంసుందర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనొద్దని డిఎల్పిఓ శ్యాంసుందర్ తెలిపారు. మంగళవారం డిఎల్‌పిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎల్పిఓ శ్యాంసుందర్ మాట్లాడుతూ మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 25, 26, 28లో 30 ఎకరాలలో సింగపూర్ టౌన్ షిప్ పేరిట ఏర్పాటు చేసిన వెంచర్ అక్రమ వెంచర్ అని పేర్కొన్నారు, గతంలోనే అక్రమ వెంచర్ అని తెలిసి అధికారులు హద్దురాళ్ళు తొలగించినట్లు వెల్లడించారు, అనంతరం వెంచర్ యజమానులు హైకోర్టు ద్వారా అనుమతులు పొందామని కొన్ని ప్లాట్లు కుడా రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు, రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలించగా వాటిలో ఎక్కడ కూడా సుప్రీం కోర్టు తుది తీర్పు ప్రకారం రిజిస్ట్రేషన్ చేసినట్లు దానిలో పొందుపరచలేదని డిఎల్పిఓ శ్యామ్ సుందర్ పేర్కొన్నారు, 2021లో హైకోర్టు ఇచ్చిన తీర్పు కూడా రద్దు చేయడం జరిగిందని, ఆ వెంచర్ పూర్తిగా అక్రమ వెంచరని స్పష్టం చేశారు, ఇటీవల వెంచర్ ను పరిశీలించడం జరిగిందని, స్కీం ద్వారా ప్లాట్లు విక్రయిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు, సింగపూర్ పేరిట పెట్టిన అనుమతులు లేని వెంచర్ లో క్రయ విక్రయాలు చేపడితే పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు, త్వరలోనే ఈ వెంచర్ యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు, అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలో ఉన్న అన్ని వెంచర్లను పరిశీలిస్తున్నట్లు డిఎల్పిఓ శ్యాంసుందర్ పేర్కొన్నారు.

# అన్ని రంగాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### - జనాకర్షణ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు పునాది - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**లింగాల, మేజర్ న్యూస్:** పేదరికాన్ని నిర్మూలిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అన్ని రంగాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని, ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జనాకర్షణ పథకాలే కాంగ్రెస్ గెలుపునకు పునాదులని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండలంలో తమ ఎన్నిక ల ప్రచార జోరును పెంచింది. మంగళవారం మండలంలోని మానాజీపేట, వల్లభాపురం, రాంపూర్, బాకారం, కోమటికుంట, దత్తారం జిలుగుపల్లి, శాయిన్ పేట, అవుసలికుంట, కేసీ తాండ, వద్దే రాయవరం, రాయవరం క్యాంప్ రాయవరం గ్రామాలలో ఎన్నికు ప్రచార హోరు సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలు, రచ్చబండల వద్ద ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ 10 ఏళ్ల బిజెపి పాలనలో దేశంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నరేంద్ర మోడీ పాలనలో దేశంలో పేద మధ్యతరగతి వర్గాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, సమాజంలో ప్రతి వర్గం భయంతో జీవిస్తుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సమానత్వం, స్వేచ్ఛ ,న్యాయం సాధించగల సామర్థ్యం కాంగ్రెస్ పార్టీకే ఉన్నదన్నారు.దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడిన చరిత్ర కాంగ్రెస్ కే ఉన్నదని గుర్తుచేశారు. నాగర్ కర్నూల్ ఎంపీగా పని చేసిన అనుభవం ఉన్న ఈ ప్రాంత సుపరిచితుడు పిలిస్తే పలికే మల్లు రవికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించడం వల్ల నల్లమల ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నీళ్లు నిధులు, నియామకాలు ఆత్మగౌరవం లక్ష్యం నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆదరించి పట్టం కట్టారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. కేంద్రంలో కూడా రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను పక్కాగా అమలు చేసి తీరుతుందని చెప్పారు. దేశంలోని ప్రజల సంక్షేమం, అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం రూపొందించిన ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రం, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రకటించిన కాంగ్రెస్ మేనిఫెస్టోను గ్రామీణ ప్రాంత ప్రజలు ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పక్కగా అమలు చేస్తారని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వుంటే రాష్ట్రంలో అభివృద్ధికి ఎటువంటి అడ్డంకులు ఉండవని, రాష్ట్రం ప్రగతి పథంలో పయనించాలంటే కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలని సూచించారు. ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలిపించడం ద్వారా నల్లమల ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు, మోపతయ్య, వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండలరావు, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మాజీ సర్పంచ్ మల్లయ్య, పూజారి వెంకటయ్య, సుధీర్ గౌడ్, లింగస్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి వేగవంతం - కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సీఎం రేవంత్ రెడ్డి మన జిల్లా బిడ్డ అని, రెండు కాంగ్రెస్ ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా అంతమొందించారని అన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలను మరిచిందన్నారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నాయకుల తీరుతో ఆ పార్టీ రాష్ట్రంలో ఎదగడం లేదన్నారు. ఇతర పార్టీల వాళ్లకు బిజెపి పార్టీ ఎంపీలుగా నిలబెట్టిందన్నారు. యువకుడు, విద్యావంతుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి గెలుపు మనకు ఎంతో అవసరమని అన్నారు. ఎంపీగా గెలిస్తే ఆయన జిల్లాకు అధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయాలకు భక్తితో ముడి పెట్టవద్దని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినా గతంలో నేను ఎమ్మెల్యేగా నిలబడినప్పుడు నాకోసం పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యువకులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మేము అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో మహబూబ్నగర్ నుంచి వంశీచంద్ రెడ్డిని, నాగర్ కర్నూల్ నుంచి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 86.93 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

### - జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో వనపర్తి జిల్లా నుండి 86.93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ ద్వారా వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా విద్యార్థులు 86.93 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఇది గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువ అని ఆయన తెలిపారు. జిల్లా నుండి 6888 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షకు హాజరు కాగా 5988 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వనపర్తి జిల్లాలోని బి.సి. సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకుంటూ పరీక్షలు రాసిన 297 మందికి 297 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో అమ్మాయిలు 3397 మంది ఉత్తీర్ణత సాధించగా, 2591 మంది అబ్బాయిలు పాస్ అయ్యారు. వనపర్తి జిల్లాలోని కే.జి.బి.లో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456